# సాంఘికశాస్త్రము - పేపరు - 1

## 1. భారతదేశం : భౌగోళిక స్వరూపాలు

1. భారతదేశ ప్రామాణిక రేఖాంశం ----------------, ఇది ---------------- గుండా పోతుంది. **($82^0 30^1$ తూర్పు రేఖాంశం, అలహాబాదు)**
2. భారత ప్రామాణిక కాలం, గ్రీన్‌విచ్ ప్రామాణిక కాలానికి -------- గంటలు ముందు ఉంది. **(5½ గం॥)**
3. హిమాలయాలలో ఎత్తైన పర్వత శిఖరాలు కలిగిన శ్రేణి ------------. **(ఉన్నత హిమాలయాలు లేక హిమాద్రి)**
4. నిమ్న హిమాలయ శ్రేణిలో -------------, ------------ పర్వత శ్రేణులు ముఖ్యమైనవి. **(పీర్‌పంజాల్, మహాభారత)**
5. హిమాలయాలలోని శివాలిక్ శ్రేణిని అరుణాచల్‌ప్రదేశ్‌లో ---------------- కొండలు అనీ, అస్సాంలో ---------------- అనీ పిలుస్తారు. **(మిష్మి, కచార్)**
6. నిమ్న హిమాలయ, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను -------------- అంటారు. **(డూన్‌లు)**
7. హిమాలయ నదులు క్రిందకి ప్రవహించే క్రమంలో శివాలిక్ పర్వతాల పాదభాగంలో నిక్షేపించబడిన సన్నటి మేఖలను ---------------- అంటారు. **(భాబర్)**
8. భాబర్ క్రింది నుండి ప్రవహించే నదులు, వాగులు బయటకు రావడంవల్ల ఏర్పడిన చిత్తడి నేలలను ---------------- అంటారు. **(టెరాయి)**
9. ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్న పీఠభూమి ----------------. **(ఛోటా నాగపూర్ పీఠభూమి)**
10. నీలగిరి పర్వతాలలో ఎత్తైన శిఖరం ----------------. **(దొడబెట్ట)**
11. అన్నామలై కొండలలోని ఎత్తైన శిఖరం ----------------. **(అనైముడి)**
12. థార్ ఎడారిలో ప్రవహించే ఏకైక నది ----------------. **(లూని)**
13. భారతదేశ దక్షిణాది అంచు నికోబార్ దీవిలోని ---------------- దగ్గర ఉంది. **(ఇందిరా పాయింట్)**

### <u>1 మార్కు ప్రశ్నలు :-</u>

**1. టెరాయి అనగానేమి?**

విశాల చిత్తడి ప్రాంతాన్ని 'టెరాయి' అంటారు.

**2. భారతదేశం నందు మూడు సముద్రాలు కలియు ప్రదేశం ఏది?**

కన్యాకుమారి.

**3. డూన్ అనగానేమి? ఉదాహరణలు రాయండి.**

రెండు పర్వత శ్రేణుల మధ్య దీర్ఘ తరంగ లోయలను "డూన్‌లు" అంటారు. ఉదా : డెహ్రాడూన్, పాట్లీడూన్

**4. భారత ప్రామాణిక కాల రేఖాంశం ఏది?**

$82^0 30^1$ తూర్పు రేఖాంశం.

### <u>2 మార్కుల ప్రశ్నలు :-</u>

**1. పశ్చిమాన ఉన్న గుజరాత్‌లో కంటే అరుణాచల్‌ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటలు ముందు అవుతుంది. కానీ గడియారాలు ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకని?**

మన భారతదేశంలో, మధ్యగా పోయే $82^0 30^1$ తూర్పురేఖాంశాన్ని ప్రామాణిక రేఖాంశంగా తీసుకొని ఒకే కాల మండలాన్ని దేశం మొత్తానికి నిర్ణయించడం వలన గడియారాలు ఒకే సమయాన్ని సూచిస్తాయి.

**2. హిమాలయాలు ప్రస్తుతం వున్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి?**

1. మధ్య ఆసియా నుండి వచ్చే చలిగాలుల వలన చలి తీవ్రత పెరుగుతుంది.
2. నైఋతి ఋతుపవనాల వలన వచ్చే వర్షపాతం పడదు.
3. భారతదేశం ఉష్ణమండల ఎడారిగా మారి ఉండేది.
4. ఉత్తర భారతదేశంలో ఎటువంటి జీవనదులు ఉండేవికావు.

# 2. అభివృద్ధి భావనలు

1. తమిళనాడులోని ---------------- లో అణువిద్యుత్ కేంద్ర స్థాపనకు వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది. **(కుడంకుళం)**
2. ప్రపంచ అభివృద్ధి నివేదిక ప్రకారం ---------------- అమెరికన్ డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను అధిక ఆదాయ దేశాలు లేక ధనిక దేశాలు అంటారు. **(12,600)**
3. 2012లో ---------------- అమెరికన్ డాలర్ల కంటే తక్కువ తలసరి ఆదాయం ఉండే దేశాలను తక్కువ ఆదాయ దేశాలు అంటారు. **(1,035)**
4. 2013 ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో భారతదేశ స్థానం ----------------. **(136)**
5. హిమాచల్ ప్రదేశ్‌లో విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టబడిన పథకం -------------. **(పాఠశాల విద్యావిప్లవం)**

## <u>1 మార్కు ప్రశ్నలు :-</u>

**1. తలసరి ఆదాయంను ఎలా లెక్కిస్తారు?**

$$\text{తలసరి ఆదాయం} = \frac{\text{దేశ మొత్తం ఆదాయం}}{\text{దేశ మొత్తం జనాభా}}$$

**2. భూమిలేని గ్రామీణ కూలీలకు సంబంధించి ఏవేని రెండు అభివృద్ధి లక్ష్యాలను తెలపండి.**

1. ఎక్కువ రోజులు పని లభించాలని కోరుకుంటారు. 2. మంచి వేతనాలు లభించాలని భావిస్తారు.

**3. అక్షరాస్యతా రేటును నిర్వచించండి.**

7 సం॥లు పైబడిన జనాభాలో చదవడం, రాయడం వచ్చిన వారిని, మొత్తం 7 సం॥లు పైబడిన జనాభాతో గుణించడం వలన "అక్షరాస్యతారేటు" ను అంచనా వేయవచ్చు.

**4. శిశుమరణాల రేటు అనగానేమి?**

1000 మంది శిశు జననాలలో 1 సం॥లోపు ఎంతమంది మరణించారో అంచనా వేయడాన్ని 'శిశుమరణాల రేటు' అంటారు.

## <u>2 మార్కుల ప్రశ్నలు :-</u>

**1. హిమాచల్‌ప్రదేశ్‌లో తలసరి ఆదాయం తక్కువ ఉన్నప్పటికి పంజాబ్ కంటే మానవాభివృద్ధి సూచికలో ముందుండటం అన్న వాస్తవం నేపథ్యంలో ఆదాయం యొక్క ప్రాముఖ్యత గురించి ఎటువంటి నిర్ధారణలు చేయవచ్చు?**

కేవలం తలసరి ఆదాయం ఆధారంగా ఒక ప్రాంతం అభివృద్ధి చెందినదా? లేదా? అని చెప్పడం సరియైనది కాదు. కాబట్టే తలసరి ఆదాయం తక్కువైనప్పటికి హిమాచల్‌ప్రదేశ్ పంజాబ్ కంటే మానవాభివృద్ధి సూచికలో ముందుంది.

**2. మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలకు కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.**

1. స్వేచ్ఛ 2. భద్రత 3. సమాజంలో అసమానత లేకుండా ఉండటం 4. ఇతరుల నుండి గౌరవం.

**3. భూమిలేని గ్రామీణ కార్మికుల అభివృద్ధి లక్ష్యాలు ఏవి?**

1. మరిన్ని రోజులపని 2. మెరుగైన కూలీ 3. స్థానిక పాఠశాలలో తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించగలగటం. 4. సామాజిక వివక్షత లేకపోవడం.

**4. మీ అభిప్రాయంలో హిమాచల్‌ప్రదేశ్‌లో ఏఏ అంశాలు పాఠశాల విద్యకు దోహదం చేశాయి?**

1. ఉచిత – నిర్భంధ విద్య. 2. మధ్యాహ్న భోజన పథకం. 3. ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ. 4. నికర హాజరు శాతం ఎక్కువగా వుండడం. 5. లింగవివక్షత తక్కువగా వుండడం.

# 3. ఉత్పత్తి, ఉపాధి

1. వ్యవసాయం, మత్స్యపరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన రంగం ----------. (ప్రాథమికరంగం)
2. యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేసే రంగం ----------------. (ద్వితీయరంగం లేదా పారిశ్రామిక రంగం)
3. వస్తువులను నేరుగా తయారు చేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలు అందించే రంగం ----------------. (తృతీయరంగం లేదా సేవారంగం)
4. స్థూల జాతీయోత్పత్తిలో ---------------- రంగం వాటా ఎక్కువగా పెరుగుతోంది. (సేవారంగం)
5. ---------------- రంగంలో ఎక్కువగా అవ్యవస్థీకృత కార్మికులు పనిచేస్తున్నారు. (వ్యవసాయ)

## 1 మార్కు ప్రశ్నలు :-

**1. ప్రచ్ఛన్న నిరుద్యోగం అనగానేమి?**

శ్రామికులకు తమ సామర్థ్యం కన్నా తక్కువ పని లభించడాన్ని ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారు. ఇది వ్యవసాయ రంగంలో అధికంగా గలదు.

**2. 'ఉపాంత రైతులు' అనగానేమి?**

తమ కుటుంబ సభ్యుల సహాయంతో కుటుంబ అవసరాలకు మాత్రమే వ్యవసాయం చేయు వారిని 'ఉపాంత రైతులు' అంటారు.

**3. 'వ్యవస్థీకృత రంగం' అనగానేమి? ఉదాహరణలివ్వండి.**

ప్రభుత్వ నిర్దిష్ట నిబంధనలకు అనుగుణంగా పనిచేయు పరిశ్రమలను 'వ్యవస్థీకృత రంగం' అంటారు.

**ఉదా :** రైల్వేలు, బ్యాంకులు, భారీపరిశ్రమలు.

**4. 'అవ్యవస్థీకృత రంగం' అనగానేమి? ఉదాహరణలిమ్ము.**

నిర్దిష్టమైన నిబంధనలు, పనివేళలు, జీతభత్యాలు లేని రంగాన్ని 'అవ్యవస్థీకృత రంగం' అంటారు.

**ఉదా :** వ్యవసాయరంగం, లఘు మరియు కుటీర పరిశ్రమలు.

## 2 మార్కుల ప్రశ్నలు :-

**1. సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది?**

1. ఇతర రంగాలలాగా నేరుగా వస్తువులను తయారు చేయకుండా వస్తువుల ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన సేవలు మాత్రమే ఈ రంగం అందిస్తుంది. 2. సేవారంగం ఇతర రంగాల అభివృద్ధికి పరిపూరక రంగంగా పనిచేస్తూ ఉంటుంది.

**2. వ్యవస్థీకృత రంగం, అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న కార్మికుల మధ్య భేదాలు తెలుపుము?**

| వ్యవస్థీకృత రంగం | అవ్యవస్థీకృత రంగం |
|---|---|
| 1. ప్రభుత్వంచే రిజిష్టరు కాబడి ప్రభుత్వ నియమ నిబంధనలను ఈ రంగంలోని సంస్థలు అనుసరిస్తాయి.<br>**ఉదా :** భారత రైల్వేలు, పోస్టాఫీసులు.<br>2. ఈ రంగంలో ఉద్యోగులు నెలవారి జీతాలు పొందుతారు.<br>3. ఇందులో పనిగంటలు పరిమితం.<br>4. ఆర్జిత సెలవులు, అనారోగ్య సెలవులు వుంటాయి. | 1. ఈ రంగంలోని సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించవు.<br>**ఉదా :** బీడీల తయారి, అగరబత్తీల తయారీ.<br>2. ఈ రంగంలో పని చేసేవారు రోజువారి వేతనాలు పొందుతారు.<br>3. ఇందులో నిర్దిష్ట పనిగంటలు ఉండవు.<br>4. ఇందులో ఎక్కువ సెలవులకు అవకాశం ఉండదు. |

**3. ప్రచ్ఛన్న నిరుద్యోగం అనగానేమి?**

అందరూ పనిచేసినట్టు ఉంటుంది. కానీ ఇందులో ఎవ్వరికి తమ పూర్తి సామర్థ్య మేరకు పనిచేయడానికి తగిన పని ఉండదు. దీనినే ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారు. ఉదా : వ్యవసాయరంగం.

**4. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనా? ఎందుకో వివరించండి?**

1. జాతీయ ఆదాయము, తలసరి ఆదాయము మొదలగు వానిని గణించడానికి సులభంగా ఉంటుంది. 2. ఏ రంగంలో ఎంత ఉత్పత్తి, ఉపాధి జరిగిందో తెలుసుకోవచ్చు. దానికనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించవచ్చు.

# 4. భారతదేశ శీతోష్ణస్థితి

1. శీతోష్ణస్థితిలోని ---------------- లను 'క్లైమాటోగ్రాఫ్'ల ద్వారా చూపించవచ్చు. **(ఉష్ణోగ్రత, వర్షపాతం)**
2. భారతదేశాన్ని ---------------- ఇంచుమించు రెండు సమభాగాలుగా చేస్తుంది. **(కర్కటరేఖ)**
3. భూమధ్యరేఖకు దూరంగా పోయేకొలది ఉష్ణోగ్రత ---------------- గా ఉంటుంది. **(తక్కువ)**
4. భూమితో పోలిస్తే సముద్రం చాలా ---------------- గా వేడెక్కి, చల్లారుతుంది. **(నిదానం)**
5. సముద్ర మట్టం నుండి ఎత్తుకు వెళుతున్న కొలది ఉష్ణోగ్రత ----------------. **(తగ్గుతుంది)**
6. ఉత్తరార్థగోళంలో ఉపఆయనరేఖ అధికపీడనం వల్ల వీచే గాలులను ------------- అంటారు. **(వ్యాపార పవనాలు)**
7. ఉపరితల వాయు ప్రవాహాలను ------------- అంటారు. **(జెట్ ప్రవాహాలు)**
8. మధ్యదరా సముద్రం నుంచి వచ్చే తుఫాను వాయుగుండాలను --------- అంటారు. **(పశ్చిమ విక్షోభాలు)**
9. భారతదేశ ఉత్తరాది మైదానాలలో పొడిగా, వేడిగా వీచే స్థానిక పవనాలను ------------- అంటారు. **(లూ పవనాలు)**
10. వేసవి ముగిసే సమయంలో దక్కన్ పీఠభూమిలో కురిసే 'తొలకరి జల్లుల'ను ఆంధ్రప్రదేశ్‌లో ----------- అంటారు. **(మామిడి జల్లులు)**
11. భారతదేశంలో అత్యధిక వర్షపాతం ------------- కాలంలో సంభవిస్తుంది. **(నైఋతి ఋతుపవన)**
12. అధిక ఉష్ణోగ్రత, గాలిలో అధిక తేమ కారణంగా వాతావరణం ఉక్కపోతగా ఉండటాన్ని ---------- అంటారు. **(అక్టోబరు వేడిమి)**

## 1 మార్కు ప్రశ్నలు :-

**1. 'క్లైమోగ్రాఫ్' అనగానేమి?**

సగటు నెలసరి ఉష్ణోగ్రత, వర్షపాతములను 'క్లైమోగ్రాఫ్' నందు సూచిస్తారు.

**2. 'జెట్‌స్ట్రీం' అనగానేమి?**

సముద్రాలలోని ఉపరితల వాయు ప్రవాహాలను 'జెట్‌స్ట్రీం' అంటారు.

**3. గ్లోబల్ వార్మింగ్ అనగానేమి?**

భూమిపై ఉష్ణోగ్రతలు పెరగడాన్ని 'గ్లోబల్ వార్మింగ్' అంటారు.

**4. 'వాతావరణం' అనగానేమి?**

ఒక నిర్దిష్ట సమయంలో ఒక ప్రదేశంలోని శీతోష్ణస్థితి పరిస్థితులను 'వాతావరణం' అంటారు.

**5. శీతోష్ణస్థితి అనగానేమి?**

దీర్ఘకాలంలో ఒక ప్రదేశంలోని ఉష్ణోగ్రత, వర్షపాతం, ఆర్ద్రత, అవపాతం మొదలగు పరిస్థితులను 'శీతోష్ణస్థితి' అంటారు.

**2 మార్కుల ప్రశ్నలు :-**

**1. హరిత గృహ ప్రభావం అంటే ఏమిటి?**

భూమిని చచేరుకునే సౌరశక్తి అంతా తిరిగి రోదసిలోకి వికిరణం చెందకుండా వాతావరణం కొంత శక్తిని పట్టి ఉంచుతుంది. దీనినే "హరిత గృహ ప్రభావం" అంటారు.

**2. "ఋతుపవన ఆరంభం" అనగానేమి?**

నైఋతి ఋతుపవనాలు భారతదేశంలో జూన్ మొదటివారంలో ఆకస్మాత్తుగా ప్రవేశిస్తాయి. దీనినే ఋతుపవన ఆరంభం అంటారు.

**3. వాతావరణంలోని అంశాలు ఏవి?**

1. ఉష్ణోగ్రత 2. వాతావరణ పీడనం 3. గాలివేగం 4. గాలిలో తేమ 5. వర్షపాతం.

## 5. భారతదేశ నదులు, నీటివనరులు

1. సింధూనది జన్మస్థానం -------------. **(టిబెట్‌లోని మానససరోవరం వద్ద కైలాస పర్వతాలు)**
2. గంగానది ------------, ------------ అనే రెండు నదుల కలయిక. **(భగీరథి, అలకనంద)**
3. బ్రహ్మపుత్రానదిని టిబెట్‌లో ------------- అంటారు. ఇది మానస సరోవరం వద్ద కైలాస పర్వతాలలోని ------------- హిమానీనదం నుండి పుడుతుంది. **(సాంగ్‌పో, చెమయంగ్‌డంగ్)**
4. బ్రహ్మపుత్రానదిని అరుణాచల్ ప్రదేశ్‌లో ------------- అంటారు. **(దిహాంగ్)**
5. అవపాతం, ఉపరితల ప్రవాహం మరియు భూగర్భ ప్రవాహాలను కలిపి ------------- అంటారు. **(అంతర్గత ప్రవాహాలు)**
6. కృష్ణానది ఉపనదైన తుంగభద్ర నదీజలాలను -----------, ----------- రాష్ట్రాలు పంచుకుంటాయి. **(ఆంధ్రప్రదేశ్, కర్నాటక)**
7. హివారే బజార్ ------------- రాష్ట్రంలోని అహ్మద్‌నగర్ జిల్లాలో ఉంది. ఇక్కడ ------------- అమలు చేస్తున్నారు. **(మహారాష్ట్రలోని, ఆదర్శగ్రామ పథకం)**
8. వ్యవసాయ కాలాలు -------------------------. **(ఖరీఫ్, రబీ, జయాద్)**

**1 మార్కు ప్రశ్నలు :-**

**1. 'దో-అబ్' అనగానేమి?**

రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'దో-అబ్' అంటారు.

**2. సింధూనది ఉపనదులు ఏవి?**

జీలం, చీనాబ్, రావి, బియాస్ మరియు సట్లెజ్.

**3. హిమాలయా నదీ వ్యవస్థలేవి?**

సింధూనది, గంగానది, బ్రహ్మపుత్రానది.

**4. ద్వీపకల్ప నదులేవి?**

గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, నర్మద, తపతి.

**2 మార్కుల ప్రశ్నలు :-**

**1. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

1. చెట్లను నరకడం నిషేధం.
2. పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం.
3. మత్తు పానీయాలు నిషేధం
4. అధిక సంతానం నిషేధం.

**2. భారతదేశ ప్రజల జీవన విధానంలో నదులు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఎలా?**

1. వ్యవసాయానికి కావలసిన నీటిని అందిస్తున్నాయి.
2. ప్రతి ఇంటికి కావలసిన నీటి అవసరాలను తీరుస్తున్నాయి.
3. రవాణా సాధనాలుగా ఉపయోగపడుతున్నాయి.
4. జలవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నాయి.

# 6. ప్రజలు

1. భారతదేశంలోని శ్రామికులలో 92% మంది ------------- ఉన్నారు. **(అవ్యవస్థీకృత రంగంలో)**
2. భారతదేశంలో జనగణన ----------- అన్న కేంద్ర ప్రభుత్వ సంస్థ నిర్వహిస్తుంది. **(సెన్సెస్ ఆఫ్ ఇండియా)**
3. భారతదేశంలో మొదటి జనగణన ------------- సం॥లో జరిగింది. **(1872)**
4. పనిచేసే వయస్సు ------------- వీరినే శ్రామిక జనాభా అంటారు. **(15–59 సం॥)**
5. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి (లింగ నిష్పత్తి) --------. **(940:1000)**
6. 2011 లో భారతదేశ అక్షరాస్యతా శాతం -------------. **(74.04%)**
7. 2011 లో భారతదేశ జనసాంద్రత చదరపు కిలోమీటరుకి ------------- వ్యక్తులు. **(382)**

## <u>1 మార్కు ప్రశ్నలు :-</u>

**1. 'లింగ నిష్పత్తి' అనగానేమి?**

1000 మంది పురుషులకు గల మహిళల సంఖ్యను 'లింగ నిష్పత్తి' అంటారు.

**2. 'జనసాంద్రత' అనగానేమి?**

ఒక చ.కి.మీ. ప్రాంతంలో నివసిస్తున్న జనాభాను 'జనసాంద్రత' అంటారు.

**3. 'జనాభాగణన' అనగానేమి?**

10 సం॥ల కాలంలో జనాభా వివరాలను నిర్దిష్టంగా నమోదు చేయడాన్ని 'జనాభాగణన' అంటారు.

## <u>2 మార్కుల ప్రశ్నలు :-</u>

**1. భారతదేశ జనగణన ప్రకారం కార్మికులను ఎన్ని రకాలుగా విభజించారు?**

నాలుగు రకాలుగా 1. వ్యవసాయదారులు 2. వ్యవసాయ కూలీలు 3. గృహసంబంధ / కుటీర పరిశ్రమలలో పనిచేసేవారు. 4. ఇతరులు.

**2. భారతదేశంలో జనాభా పెరుగుదలకు గల కారణాలు ఏవి?**

1. జననాల రేటు అధికంగా ఉండడం.
2. మరణాల రేటు తక్కువగా ఉండడం.
3. వైద్యవిజ్ఞానం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండడం.
4. ఫెర్టిలిటీరేటు అధికంగా ఉండడం.
5. నిరక్షరాస్యత.

**3. 'అధిక జనాభా అనేక సమస్యలను సృష్టిస్తుంది' దీనిని నీవు సమర్థిస్తావా? నీ సొంత మాటలో రాయుము.**

1. అధిక జనాభా అనేక సమస్యలను సృష్టిస్తుంది. దీన్ని నేను సమర్థిస్తాను.
2. నిరుద్యోగులు పెరుగుతారు. పనిచేయని వారి సంఖ్య పెరుగుతుంది.
3. తలసరి ఆదాయం తగ్గును.
4. విద్య, ఆరోగ్యం, రవాణా వంటి సదుపాయాలు అందరికీ కలుగజేయడం ప్రభుత్వానికి కష్టం అవుతుంది.

# 7. ప్రజలు - నివాస ప్రాంతాలు

1. ఢిల్లీలో చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని గుడిసెల్ని ------------- అంటారు. **(జుగ్గిజోప్డీలు)**
2. నివాస ప్రాంతం యొక్క మూడు మౌలిక విషయాలు ---------, ----------, ----------.
**(1. ప్రదేశం 2. పరిస్థితి 3. ఆ ప్రదేశం యొక్క చరిత్ర)**
3. గ్రామాలలో అమ్మకాలు, కొనుగోళ్ళ కొరకు ------------- జరిగేవి. **(వారపు సంతలు)**
4. ప్రజలు ఎక్కువగా వ్యవసాయేతర పనులు చేపడుతూ నగరాలు, పట్టణాల్లో నివాసమేర్పరచుకోవడాన్ని ------------- అంటారు. **(పట్టణీకరణ)**
5. కోటి జనాభాకి మించి ఉన్న నగరాలను ------------- అంటారు. **(మహానగరాలు)**
6. పెద్ద పెద్ద విమానాశ్రయాల చుట్టూ ఏర్పడే నివాస ప్రాంతాలను ------ అంటారు. **(విమానాశ్రయ నగరాలు)**

## 1 మార్కు ప్రశ్నలు :-

**1. 'పట్టణీకరణ' అనగానేమి?**

పట్టణాల సంఖ్య పెరగడాన్ని 'పట్టణీకరణ' అంటారు. (లేదా) పట్టణ జనాభా పెరగడాన్ని 'పట్టణీకరణ' అంటారు.

**2. 'జుగ్గిజోప్డి' అనగానేమి?**

ఢిల్లీలో చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని గుడిసెలను 'జుగ్గిజోప్డిలు' అంటారు.

**3. నివాస ప్రాంతం అంటే ఏమిటి?**

ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతినే నివాస ప్రాంతం అంటారు.

## 2 మార్కుల ప్రశ్నలు :-

**1. విమానాశ్రయ నగరం అంటే ఏమిటి?**

భారతదేశంలో సహా అనేక దేశాలలో కొత్త రకపు నివాస ప్రాంతాలు ఏర్పడుతున్నాయి. ఈ నివాస ప్రాంతాలు పెద్ద, పెద్ద విమానాశ్రయాల చుట్టూ ఏర్పడుతున్నాయి. అందుకే వీటిని విమానాశ్రయ నగరాలు అన్నారు.

# 8. ప్రజలు - వలసలు

1. భారతదేశంలో ప్రధానంగా ---- ప్రాంతాల నుండి, ---- ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. త(గ్రామీణ, పట్టణ)
2. మహారాష్ట్రలో చెరుకు నరికివేతకు వచ్చే కూలీలు నివాసముండే గుడిసెలను --------- అంటారు. **(కోపీలు)**
3. 50 - 100 కోపీలు ఉండే ప్రాంతాన్ని ------------- అనీ, 200-500 కోపీలు ఉండే ప్రాంతాన్ని ------------- అనీ అంటారు. **(గాడి, టైర్)**
4. అస్సాంలో తోటల పనికి వెళ్ళే గిరిజన జాతి -------------. **(సవర)**
5. ఒడిశాలోని గనుల త్రవ్వకానికి వెళ్ళే గిరిజన జాతులు -------------. **(ముండ, సంతాల్)**
6. భారతీయులు విదేశాలకు వలస వెళ్ళి పనిచేయటాన్ని --------- పర్యవేక్షిస్తుంది. **(వలసల చట్టం, 1983)**

## 1 మార్కు ప్రశ్నలు :-

**1. 'అంతర్గత వలసలు' అనగానేమి?**

దేశం లోపల జరిగే వలసలను 'అంతర్గత వలసలు' అంటారు.

**2. 'అంతర్జాతీయ వలసలు' అనగానేమి?**

దేశం బయట, వివిధ దేశాల మధ్య జరిగే వలసలను 'అంతర్జాతీయ వలసలు' అంటారు.

**2 మార్కుల ప్రశ్నలు :-**

**1. ప్రజల వలసలకు ప్రధాన కారణాలేమిటి?**

1. తమ స్వస్థలంలో తగిన ఉపాధి సౌకర్యాలు లేకపోవడం.
2. తమ జీవనానికి సరిపడ ఆదాయమును స్వస్థలంలో సంపాదించలేకపోవడం.
3. ఇతర ప్రాంతాలలో మంచి ఆదాయమును లభించగలదని ఆశించడం.
4. ఇతర ప్రాంతాలలో కుటుంబానికి మంచి అవకాశాలు, సౌకర్యాలు వుండడం.

**2. ఎందుకోసం భారతదేశం వివిధ దేశాలలో దౌత్య కార్యాలయాలను ఏర్పరుస్తున్నది?**

1983 చట్టం ప్రకారం వలసల చట్టంలో పొందుపరచిన విధంగా చట్టపర విధానాలను పాటించి అంతర్జాతీయ వలస కార్మికుల సంక్షేమాన్ని కాపాడడానికి.

## 9. రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

1. రాంపురానికి ------------- అనే పెద్ద ఊరు 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. **(రాయిగంజ్)**
2. ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటికంటే ఎక్కువ పంటలను సాగు చెయ్యటాన్ని ------------- అంటారు. **(బహుళ పంటల సాగు)**
3. భూమి, శ్రమ, భౌతిక పెట్టుబడులు, వ్యాపారవేత్తలను ------------- అంటారు. **(ఉత్పత్తి కారకాలు)**

**1 మార్కు ప్రశ్నలు :-**

**1. 'బహుళ పంటల' వ్యవసాయం అనగానేమి?**

ఒక సం॥లో ఒక భూభాగంలో వివిధ రకాల పంటలు పండించటాన్ని 'బహుళ పంటల' వ్యవసాయం అంటారు.

**2. ఆధునిక వ్యవసాయ పద్ధతులేవి?**

1. సంకరజాతి విత్తనాల వాడకం (HYV).
2. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకాల వాడకం.
3. మెరుగైన జలనిర్వహణా విధానం.
4. యంత్రాలను వాడటం.

**2 మార్కుల ప్రశ్నలు :-**

**1. భారతదేశ వ్యవసాయ విధానంలో వచ్చిన మార్పులు ఏవి?**

1. సాంప్రదాయ విత్తనాల బదులు అధిక దిగుబడి నిచ్చే విత్తనాల వాడకం పెరిగింది.
2. సహజ ఎరువుల వాడకం బదులుగా రసాయనిక ఎరువుల వాడకం పెరిగింది.
3. క్రిమిసంహారక మందుల వాడకం పెరిగింది.
4. వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగింది.

**2. "అధికంగా రసాయనిక ఎరువుల వాడకం మరియు క్రిమిసంహారక మందుల వాడకం వలన నేల సారమును కోల్పోతున్నది" దీనిపై నీ అభిప్రాయం.**

అవును. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు అధికంగా వాడడం వలన నేల తన సారాన్ని కోల్పోతున్నది

కారణం :

1. రసాయనిక ఎరువుల వాడకం వలన నేల తన సహజశక్తిని కోల్పోతుంది.
2. రసాయనిక ఎరువులు భూగర్భ జలాలను సైతం కలుషితం చేస్తున్నాయి.
3. అధికంగా పురుగు మందులు వాడడం వలన చీడ, పీడలు నాశనం కాకపోగా వాటిలో రోగనిరోధకశక్తి పెరుగుతున్నది.
4. దీనివలన మన చుట్టూ వున్న వాతావరణం కలుషితం అవుతున్నది.

# 10. ప్రపంచీకరణ

1. ఒక దేశం కంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తిని చేపట్టే లేదా ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను ------------- అంటారు. **(బహుళజాతి సంస్థలు)**
2. బహుళజాతి కంపెనీలు ఆయా దేశాల స్థానిక కంపెనీలతో కలిసి ఉత్పత్తిని చేపట్టడాన్ని ----------- అంటారు. **(జాయింట్ వెంచర్లు)**
3. ప్రభుత్వం విధించిన అవరోధాలను, పరిమితులను తొలగించటాన్ని -------- అంటారు. (ఆర్థిక సరళీకరణ)
4. ప్రపంచంలోని దాదాపు -------- దేశాలు ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యసంస్థలో సభ్యులుగా ఉన్నాయి. **(150)**
5. భారతదేశంలో ------------- రంగం అత్యధిక ఉపాధిని కల్పిస్తోంది. **(వ్యవసాయ (లేదా) ప్రాథమిక)**

**<u>1 మార్కు ప్రశ్నలు :-</u>**

**1. 'ప్రపంచీకరణ' అనగానేమి?**

దేశాల మధ్య ఉత్పత్తిని అనుసంధానం చేయడాన్ని 'ప్రపంచీకరణ' అంటారు.

**2. 'సరళీకరణ' అనగానేమి?**

ఆర్థిక అంశాలలో ప్రభుత్వ నిబంధనలను, సరళతరం చేయడాన్ని 'సరళీకరణ' అంటారు.

**<u>2 మార్కుల ప్రశ్నలు :-</u>**

**1. 'అరబ్ వసంతం' అనగానేమి?**

పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికాలలో ట్యునీసియా, ఈజిప్టు వంటి దేశాలలో ఒక దానితో ఒకటి ప్రభావితమై నియంతలను తొలగించటానికి విప్లవాలు చోటు చేసుకున్నాయి. దీనినే 'అరబ్ వసంతం' అని ప్రసార మాధ్యమాలు పేర్కొన్నాయి.

# 11. ఆహార భద్రత

1. భారతదేశంలోని పట్టణ ప్రాంతాల్లో రోజుకు -------------, గ్రామీణ ప్రాంతాల్లో ---------- శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి. **(2100 కాలరీలు, 2400 కాలరీలు)**
2. ------------- ఉన్న వాళ్ళకు ప్రతి కుటుంబానికి, నెలకు 35 కిలోల ఆహార ధాన్యాలు అందుతాయి. **(అంత్యోదయ కార్డు)**
3. భారత ప్రభుత్వం భారత ఆహార సంస్థ ద్వారా కొని నిల్వచేసే ఆహార ధాన్యాలను ------------- అంటారు. (బఫర్ నిల్వలు)
4. ప్రభుత్వం రైతులకు చెల్లించే కనీస ధరను ------------- అంటారు. **(కనీస మద్దతు ధర)**
5. భారత ప్రభుత్వం ఆహార భద్రతా చట్టం రూపొందించిన సం॥ -------------. **(2013)**
6. జాతీయ పోషకాహార సంస్థ ------------- లో ఉంది. **(హైదరాబాదు)**

**<u>1 మార్కు ప్రశ్నలు :-</u>**

**1. 'కనీస మద్ధతు ధర' అనగానేమి?**

వివిధ పంటలకు ప్రభుత్వం నిర్ణయించు ధరలను 'కనీస మద్ధతు ధర' అంటారు.

**<u>2 మార్కుల ప్రశ్నలు :-</u>**

**1. భారత ప్రభుత్వ ఆహార చట్టం గూర్చి నీకు ఏమి తెలియును?**

1. భారత ప్రభుత్వ ఆహార చట్టం ప్రజలకు వున్న ఆహార హక్కుకి చట్టబద్ధతనిచ్చింది.
2. ప్రభుత్వం ఒకవేళ ఆహార ధాన్యాలు అందించే పరిస్థితిలో లేకపోతే ప్రజలు వాటిని కొనుగోలు చేయటానికి నగదును ప్రభుత్వం అందించాలి.

3. కొన్ని సంవత్సరాలపాటు దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారికి కేంద్రప్రభుత్వం బియ్యం, గోధుమ, చిరుధాన్యాలను వరుసగా 3, 2, 1 రూ॥లకు అందించాలి.

**2. ప్రజాపంపిణి వ్యవస్థ గురించి నీకేమి తెలియును.**

1. ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరపై సరఫరా చేయడాన్ని ప్రజాపంపిణి వ్యవస్థ అంటారు.
2. ఇది పేదప్రజలకు ఆహారభద్రతను కల్పిస్తుంది.
3. ఆహార ధాన్యాల ధరలను నిలకడగా ఉంచడంలో ఎంతో ఉపయోగపడుతుంది.
4. పోషకాహార లోపాన్ని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

## 12. సమానత - సుస్థిర అభివృద్ధి

1. ఒక దేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులు, సేవల విలువను ------- సూచిస్తుంది. **(స్థూల జాతీయోత్పత్తి)**
2. సహజ వనరులను అందించటంలో పర్యావరణ సామర్థ్యాన్ని ---- అంటారు. **(పర్యావరణ వనరుల సరఫరా విధి)**
3. కాలుష్యాన్ని పర్యావరణం గ్రహించి ప్రమాద రహితంగా మార్చే శక్తిని ------- అంటారు. (శుద్ధి చేసే విధి)
4. దోమల నియంత్రణ కోసం డిడిటి పిచికారి చెయ్యటం వల్ల మనుషులపై, పక్షులపై పడే ప్రభావం గురించి -------- 1962లో ------- అన్న పుస్తకం రాశారు. **(రాచెల్‌కార్సన్, సైలెంట్ స్ప్రింగ్ (నిశ్శబ్దవసంతం))**
5. భారతదేశంలో ------- అనే రసాయనిక పురుగుమందు హానికారక ప్రభావాన్ని చూశారు. **(ఎండోసల్ఫాన్)**
6. జలసింధి గ్రామస్థుడైన బావా మహాలియా ------------- రాష్ట్రానికి చెందినవారు. **(మధ్యప్రదేశ్)**
7. నర్మదా నదిపై నిర్మిస్తున్న సర్దార్ సరోవర్ ఆనకట్టకు వ్యతిరేకంగా జరుగుతున్న పర్యావరణ ఉద్యమం -------------. **(నర్మదా బచావో ఆందోళన్)**
8. ఉత్తరాఖండ్‌లోని అడవులను కాపాడటానికి చెట్లను హత్తుకునే ఉద్యమం ------------. **(చిప్కో ఉద్యమం)**
9. ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థ మొదలైన ప్రాంతం -------------. **(ఆంధ్రప్రదేశ్‌లోని మెదక్ జిల్లా జహీరాబాద్ మండలం)**

### <u>1 మార్కు ప్రశ్నలు :-</u>

**1. 'సుస్థిర అభివృద్ధి' అనగానేమి?**

భావితరాలకు వనరులను అందించగల అభివృద్ధిని 'సుస్థిర అభివృద్ధి' అంటారు.

**2. 'జీవవైవిధ్యం' అనగానేమి?**

ఒక ప్రాంతంలో అధిక సంఖ్యలో వివిధ వృక్షాలు, జంతువులు ఉండటాన్ని 'జీవవైవిధ్యం' అంటారు.

### <u>2 మార్కుల ప్రశ్నలు :-</u>

**1. పర్యావరణాన్ని 'సహజ పెట్టుబడి' అని ఎందుకు అంటారు.**

1. ఉత్పత్తి ప్రక్రియలో భూమి, నీరు, ఖనిజాలు, చెట్ల నుంచి వచ్చే ఉత్పత్తులు, పశువులు వంటివి ప్రకృతిలో కీలకమైన వనరులు. ఇవి మానవుని సృష్టికాదు.
2. ఈ వనరులు అందుబాటులో లేకుండాపోయినా లేదా కలుషితమైనా, విధ్వంసమైనా ఎక్కువగా నష్టపోయేది మనమే. అందువల్ల పర్యావరణాన్ని సహజ పెట్టుబడిగా చెప్పవచ్చు.

**2. నీటిని ఉమ్మడి ఆస్థిగా ఎందుకు పరిగణించాలి?**

1. భూమి మీద నివసించే మానవ, జంతు, వృక్ష జాతులన్నింటికి జీవనాధారం నీరు.
2. పంటలు, విద్యుత్ మొదలగు ఉత్పత్తులన్ని నీటిపై ఆధారపడి వున్నాయి.
3. నీరు ప్రకృతి వనరు. ఏ ఒక్కరు సృష్టించినదికాదు. అందువల్ల నీటిని ఉమ్మడి ఆస్థిగా పరిగణించాలి.

**3. ప్రాజెక్టులు లేదా డ్యామ్‌ల వలన కలిగే నష్టాలు ఏవి?**


1. అనేకమంది ప్రజలు నిర్వాసితులు అవుతారు.
2. చుట్టూవున్న ప్రాంతాలు ముంపునకు గురిఅవుతాయి.
3. సారవంతమైన భూమిని కోల్పోవలసి వస్తుంది.
4. అనేక పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి.

## అబ్రివేషన్లు


| | | |
|---|---|---|
| 1. | GDP | – స్థూల జాతీయోత్పత్తి |
| 2. | AGW | – ఆంత్రపోజెనిక్ గ్లోబల్ వార్మింగ్ (మానవ కారణంగా భూగోళం వేడెక్కటం) |
| 3. | IPCC | – ప్రపంచ దేశాల మధ్య అంతర ప్రభుత్వ సంఘం (Inter Governmental Panel on Climate Change) |
| 4. | DDA | – ఢిల్లీ అభివృద్ధి సంస్థ (Delhi Development Authority) |
| 5. | MGNREGA | – మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (Mahatma Gandhi National Rural Employment Guarantee Ayojana) |
| 6. | MNC | – బహుళ జాతి సంస్థ (Multi National Company) |
| 7. | WTO | – ప్రపంచ వాణిజ్య సంస్థ (World Trade Organization) |
| 8. | SEZ | – ప్రత్యేక ఆర్థిక మండలి (Special Economic Zone) |
| 9. | IBRD | – పునర్నిర్మాణ, అభివృద్ధి అంతర్జాతీయ బ్యాంకు (International Bank for Reconstruction and Development) |
| 10. | IDA | – అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (International Development Agency) |
| 11. | IMF | – అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monitary Fund) |
| 12. | FCI | – భారత ఆహార సంస్థ (Food Corporation of India) |
| 13. | MSP | – కనీస మద్దతు ధర (Minimum Support Price) |
| 14. | ICDS | – సమగ్ర శిశు అభివృద్ధి పథకం (Integrated Child Development Scheme) |
| 15. | BMI | – శరీర బరువు సూచిక (Body Mass Index) |
| 16. | HDI | – మానవాభివృద్ధి సూచిక (Human Development Index) |

# భారత దేశము

# నైసర్గిక స్వరూపము



# భారతదేశం - నదులు



జీలం
రావి
చీనాబ్
బియాస్
సట్లెజ్
సింధూ నది
మానస
సరోవరం
బ్రహ్మపుత్రా నది
దిబంగ్
లోహిత్
యమునా నది
శారదా
గోమతి
కోసి
లూని నది
చంబల్
బేత్వా
కెన్
గంగా నది
సోన్
సబర్మతి
మహి నది
నర్మదా నది
దామోదర్ నది
23 ½° ఉత్తర
అక్షాంశం – కర్కట రేఖ
తపతి నది
మహా నది
గోదావరి నది
కృష్ణా నది
తుంగభద్రా నది
పెన్నా నది
కావేరి నది
82 ½° తూర్పు రేఖాంశం
అరేబియా సముద్రము
బంగాళాఖాతం
హిందూ మహా సముద్రము

# FOR MORE SOCIAL STUDIES

**PPTs, Videos, Previous Question Papers, Model papers, Lesson Plans, Teaching Notes, Materials, Maps……etc., in Telugu and English Mediums of APSCERT syllabus.**

**Visit**



K. SURESH

http://sureshsrikalahasti.weebly.com/
gurudeva.com - new
http://mana social.weebly.com
https://www.youtube.com/user/1973shekar
https://www.youtube.com/user/kunaatisuresh